# ముష్టిచెట్టు



ఎబివి నరసింహారావు

**కుండలు చెయ్యడానికి మట్టిని తొక్కుతున్న గవరయ్య కొడుకు మాటలు విని నిశ్చేష్టుడయ్యాడు రోటిలో జొన్నలు తొక్కుతున్న సీతమ్మ కొడుకు మాటలు విని కొయ్యబారిపోయింది ఆమె చేతిలో రోకలి మరి కదలలేదు. ఆ క్షణంలో భరించలేని నిశ్శబ్దం అక్కడ ఆవరించింది**

క్షణాలు దొర్లిపోయాయి. సీతమ్మ తేరుకొని చేతిలో రోకలిని గోడకు ఆనించింది.

"మనవంతా కుండలు సేసుకొనే బతికాంరా... నీ తాత, ముత్తాత, ఇంకా ఆళ్ళ పెద్దోళ్ళంతా ఈ కుండలు చేసుకొనే బతికార్రా – ఇయ్యాల పట్నంలో ఇంగిలీసు సదువు సదువుతున్నావని మీ అయ్య కుండలు సెయ్యడం మానుకోవాలా? పట్నానికొచ్చి కుండల బేరం సెయ్యడం మానుకోవాలా? – సివరకు ఇట్టా తయారైనావేందిరా?" – సీతమ్మ గొంతులో మందలింపుకన్నా ఆవేదన ఎక్కువగా ధ్వనించింది.

బుగ్గలు నొక్కుకుంటూ చోద్యంగా అడుగుతున్న తల్లివేపు చూడలేక తల దించుకొన్నాడు వెంకటేశు. మళ్ళీ నిశ్శబ్దం రాజ్యంచేసింది కొంతసేపు.

"ఈ కుండలు అమ్ముకొనే మనం కట్టుకింది కయ్య కొన్నాంరా! – ఇయ్యే మనకు ఈ గూడును నింబెట్టాయి. ఇప్పుడు నీ కియి పనికిరాకుండాపోయాయి!... అయినా నీకు పెద్ద సదువులు సదివించొద్దంటే ఇన్నాడా మీ అయ్య? – ఇప్పుడు నీకు ఈ కుండలూ పనికిరాకుండాపొయ్యాయి. ఆటిని సేసుకొనే అమ్మా, అయ్యా కూడా పనికిరాకుండాపొయ్యారు. ఆటి డబ్బు మాత్రం పనికొత్తాది." – ఈసారి సీతమ్మ కంఠంలో ఆగ్రహం ధ్వనించింది.

"కుండలు - కుండలు కుండలు – వెధవ కుండలు – ఇవి మనకు మేడలిచ్చాయా – మిద్దెలిచ్చాయా? అయినా ఇవన్నీ నాకనవసరం. ఆడికి అయ్య బండిమీద కుండలేసుకొనివచ్చి అమ్ముతావుంటే నాకు తల కొట్టేసినట్టున్నాది. నా స్నేహితులంతా ఎగతాళిచేస్తున్నారు..." ఉక్రోషంగా అన్నాడు వెంకటేశు.

"కుండలుకాక ఏం సెయ్యమంటావురా - ఉద్యోగాలు సెయ్యమంటావా – ఊళ్ళేలమంటావా మీ అయ్యని? – కుండలు ఏసకపోయి పట్నంలో అమ్మితే అవమానమా? తల కొట్టేసినట్టుందా నీకు? మరి ఆటిని సేసి అమ్ముకోకపోతే ఏం తింటావు బువ్వ? నువ్వు సదుంకుని గొప్పోడివై ఉద్యోగం సేసేటప్పుడు ఇయ్య సెయ్యడం మానేత్తాలేంరా." – సీతమ్మ ధిక్కరించింది.

"ఎందుకులేయే ఆడితో కుర్రసన్నాసి తెలిసీ తెలీక వాగుతాడు. ఈసారి పట్నంపోకుండా ఈ పక్క వూరి సంతకు పోతాలే – ఆడికీ సిగ్గుగా వుండదు." గవరయ్య మెల్లిగానే అన్నా అతని కంఠం ఎందుకో వణికినట్లయింది.

"ఓసోస్ - ఎనకేసుకొస్తుండాడయ్యా ఇంతోటి కొడుకుని ఇట్టా సేసే ఆడు ఈగతికి వొచ్చాడు. పట్నం బళ్ళో అచ్చర ముక్కలేం వొచ్చాయో తెల్దాయిరి. ఇటు కులవు ఇద్దె నేర్చుకోకపోయె – మట్టిలో కాలెట్టడం నేర్చుకుండా ఇంతోణ్ణి చేస్తివి. ఇయ్యాల ఆడికి ఈ కుండలు పనికిరాకుండాపోయాయి. రేపు మనవే పనికిరాకుండాపోతాం." సీతమ్మ విసురుగా జొన్నలు తొక్కడం ప్రారంభించింది.

గవరయ్య కాళ్ళు మట్టిలో కదిలాయి వెంకటేశు విసురుగాలేచి బయటకు వెళ్ళిపోయాడు. దూరంగా వెళ్తున్న కొడుకును పడిపోయిన పెరటిగోడమీదనుంచి చూసి నిట్టూర్చాడు గవరయ్య.

* * *

"ఏందిరా గవిరిగా! – ఎంకటేశు పదో కళాసు తప్పాడంటగా – ఆడికి సదువు ఒంటబట్టినట్టులేదు" - నోట్లో చుట్ట తీసి పుక్కుస

మ్మేసి అన్నాడు మునసబు పడకకుర్చీలో బరువుగా కదులుతూ.

మునసబు మాటలకు గవరయ్య ఏమీ మాట్లాడలేదు. ఎడ్లముందు గడ్డివేసి వాటిని మురుతూ ఉండిపోయాడు మౌనంగా.

‘‘పోన్లే తప్పితే తప్పదులే – దిగులుపడువాక. ఆడు పాసైతేమాత్రం చేసేది ఏముంది ? మహా

## ముష్టి చెట్టు

ఎమ్మేలు, బియ్యేలు సదివినోళ్ళే చేతులూపుకుంటూ తిరుగుతా ఉండారు ఉద్యోగాల్లేక. మన రైసుమిల్లుకు పంపించు–లెక్కలు రాయడానికైనా పనికొస్తాడేమో'' – మునసబు అన్నాడు.

గవరయ్య ఇంకా మౌనంగా ఉండడం చూసి,

‘‘సీతాలు చెప్పిందిలేరా – ఆడు పెయిలయ్యాడని ఒకటేమైన బాధపడిపోతన్నావంటగా–పర్లేదులే– ఇంకా చిన్నోడేకదా – మన దగ్గర కాస్త పని నేర్చుకుంటే...'' నోట్లో చుట్ట గుండ్రంగా తిప్పుతూ అన్నాడు మునసబు.

‘‘ఇన్నేళ్ళు కట్టపడ్డాను – కుండలమ్మి, తమరిచ్చిన జీతం పెట్టి ఆడివి ఈదదాకా


# బ్రిటానియా పాల బిస్కట్



పెరిగే పాపాయిలకు రుచివంతమైన తోడు!

రుచికరమైన, పుష్టికరమైన

బ్రిటానియా

మిల్క్ బికీస్




లింటాస్–BBC-MB-3-203 TL

సామెతల కథలు

# అష్టావధానం

పద్మావతీ గంగాధర్

ఒకేసారి అనేక విషయాలను గురించి ఆలోచిస్తున్నా, ఒకేసారి ఒకరికంటే ఎక్కువమందికి సమాధానాలు చెబుతున్నా యీ పలుకుబడిని ఉపయోగిస్తారు. ఒక్కొక్కసారి ఎవరైనా ఒంటరిగా కూర్చొని దీర్ఘంగా ఆలోచిస్తున్నా, వెటకారంగాకూడ, ''ఏమిటిరా అష్టావధానం చేస్తున్నావు'' అంటుంటాం.

అష్టావధానం ఒక సాహిత్య ప్రక్రియ. ఒకేసారి ఎనిమిది సమస్యలను గురించి ఆలోచించటం, ఆ సమస్యలను పూరించటం, అష్టావధానంలో ప్రధాన భాగం.

ఈ గొప్ప ప్రక్రియ, ఒక్క తెలుగు భాషకి మట్టుకే పరిమితమైనదని చెప్పవచ్చు. తెలుగు భాషాభిమానులు గర్వించవల్సిన విషయం కూడాను. శతావధానాలు కూడా వున్నాయి. చేసిన తెలుగు పండితులూ వున్నారు.

అవధానాన్ని చేసే పండితుణ్ని అవధాని అంటారు. అవధానిని ప్రశ్నించే ఎనిమిదిమందిని పృచ్ఛకులు అంటారు. ఈ ఎనిమిదిమంది పృచ్ఛకులూ సమస్యలు అవధానికి యిస్తారు. వాటిని అతడు పూరించాలి. సమాధానాలు పద్యరూపంలో చెప్పాలి.




పృచ్ఛకులు న్యస్తాక్షరీ, ఆశు కవిత్వం, వర్ణన, దత్తపది, సమస్య, అప్రస్తుత ప్రసంగం, నిషిద్ధాక్షరీ, గంటలూ, నిర్వహిస్తారు.

అవధాని, ప్రతి పృచ్ఛకునికి సమాధానం, పద్యరూపంలోనే చెప్పాలి కాబట్టి, ఒక్కొక్కరికి సమాధానంగా ఒక్కొక్కరికీ, ఒక్కొక్క చరణంలో చెబుతాడు. అలా నాల్గుసార్లు, నాల్గు చరణాలూ చెబుతాడు సమాధానం పూర్తి అవుతుంది. పద్యం చందోబద్ధంగా కూడా వుండాలి.

అవధాని, సమాధానం చెప్పటానికి, ఆలోచనా నిమగ్నుడై వున్నప్పుడు, అతడ్ని తప్పుదోవను పట్టించటానికీ, సమస్యను ఆలోచించకుండా చేయటానికీ, అప్రస్తుత ప్రసంగం నిర్వహించే పృచ్ఛకుడు, అప్రస్తుత ప్రశ్నలు వేస్తూంటాడు. అతడికి సమాధానం, ఒక్కొక్క మార్గంలోనే చెప్పాలి అవధాని. అతడలా సతమవుతూంటే, గంటలు కొడుతూంటాడు మరొక పృచ్ఛకుడు. అవధాని పానకంలో పుడకలాంటి అప్రస్తుత పృచ్ఛకునితో తట్టుకుంటూ, కొట్టే గంటలను కూడ గుర్తుపెట్టుకోవాలి.

ఒక్కొక్క చరణాన్ని చంధోబద్ధంగా చెప్పటమేగాక, నాల్గు వరసల తరువాత, పూర్తి పద్యాన్ని కూడ చెప్పి, ప్రతిపృచ్ఛకుని సమస్యలనూ పూరిస్తాడు. కార్యక్రమము చివరవరకూ గంటలెన్ని కొట్టిందీ ఖచ్చితంగా చెబుతాడు. అంతటితో అష్టావధానం పూర్తవుతుంది.

అవధాని ఎంత కష్టపడతాడో, అష్టావధానాన్ని స్వయంగా చూస్తేనే తెలుస్తుంది. ఇక శతావధానాన్ని గురించి చెప్పనవసరంలేదు.

---

చదివించాను. నుదుటి రాత బాగాలేక తప్పాడు. ఈ కళాసు పాసు సేయించాక — ఆనక ఉద్యోగం సేత్తే బాగుంటాది — లేకపోతే పెయిలయ్యాననే ఆడుకీ మనసు సీకుతుంటాది దొరా!''

గవరయ్య మాటలు విని అప్రతిభుడైనాడు మునసబు. చాలాసేపు ఆయన ఏమీ మాట్లాడ లేదు.

''సరే — నీ ఇష్టం. సీతాలు మరీ మరీ బతిమిలాడితే కాదనలేక అన్నాను.''

మునసబు గుర్రుగా అన్నాడు.

గవరయ్య గట్టిగా నిట్టూర్చాడు.

* * *

'ఏరా ఏలెడు లేవు — పదో కళాసు పదిసార్లు సదివినా పాసుకాలేని ఎదవ్వి తాగుడు కావాల్సొచ్చిందంట్రా? — ఏనాడైనా నీ అయ్య తాగడం సూసినావంట్రా? — పగలనక, రెయ్యనక రెక్కలు ముక్కలు సేసుకొని, కుండలు సేసి సంపాదించి పంపుతావుంటే సోకైన గుడ్డలేసుకొని సీమ సారాయి తాగుతావా? — అదేందిరా అని అడిగితే అయ్యమీద సెయ్యి సేసుకొంటావట్రా నువ్వు? పట్నం వొచ్చి కుండలు అమ్మితే అవమానమని అఘోరించినోడివి తాగి తందనాలాడితే అవమానంగా లేదురా — సేగితుల ముందర కన్నతండ్రి పైన తిరగబడితే అవమానంగా లేదంట్రా నీకు — ఇదేరా నువ్వు నేర్చిన సదువు — ఇదేనంట్రా నీకు ఇన్నేళ్ళనుంచి పట్నం బళ్ళో సెప్పిన సదువు? గునం, మంచి — సెడు సెప్పని సదువులెందుకురా నీకు? అదేది సెప్పని ఈ పుత్తకాలెందుకురా — తగలెయ్యను. సదు పైకొంటావని — వృద్ధిలోకొస్తావు — మమ్మల్ని వుద్ధరిస్తావు అని ఆశపడ్డామే కాని ఇంత బష్టుడవుతావనుకోలేదురా — ముష్టి చెట్టుకు నీళ్ళు పోసినందుకు మాకు కావలసిందే ఈ శాస్తి — పో అవతలకి'' — సీతమ్మ భద్రకాళిలా లేచింది. ఆమె కేకలు విని బెదరిపోయాడు వెంకటేశు. ఎదురుగా పొయ్యిమీద ఉన్న పుస్తకాలను తల్లి పొయ్యిలోకి విసిరేస్తూంటే తల వంచుకొన్నాడు వెంకటేశు.

ఆ పుస్తకాలు అతని మెదడులో ఏమి జ్ఞానాన్ని నింపాయో కాని, పొయ్యిలో మండిపోతూ అతని మొహంమీద ఎర్రని రంగును మాత్రం పూసాయి. కాలిపోతున్న పుస్తకాలను చూసి కళ్ళు వత్తుకున్నాడు గవరయ్య. ★